నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 పేజీలు 8





## పట్టుచీరపై ఎంబ్రాయిడరీతో 108 లలితా సహస్రనామాలు

ఏడాది క్రితం చుండూరు సరస్వతికి ఆలోచన

12న శ్రీశైలంలో దేవతామూర్తులకు సమర్పించనున్న కానుక

8లో...

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత

నియోజకవర్గంలో 13 మందికి రూ.17.56 లక్షలు సీఎం రిలీఫ్

లబ్ధిదారులకు నగదు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



8లో...

# 26 వేల టన్నుల చెత్త వదిలివెళ్లారు..

### కందుకూరుకు పూర్తి సహకారం: కొమ్మారెడ్డి పట్టాభిరామ్

### గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డంపింగ్ యార్డు కష్టాలు: ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 15వ తేదీన కందుకూరులో జరగబోతున్నటువంటి స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని, స్వచ్ఛ కందుకూరుకు ఆయన శ్రీకారం చుట్టబోతున్నారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరిక మేరకు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డుతో పాటు దూబగుంట గ్రామ సమీపాన ఏర్పాటు చేసిన వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను తెదేపా సీనియర్ నాయకులు దివి శివరాం, ఉన్నతాధికారులతో కలిసి పట్టాభిరామ్ సందర్శించారు. అనంతరం పట్టాభిరామ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 15న జరగబోతున్న స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ కందుకూరు కార్యక్రమానికి ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టబోతున్నారన్నారు. ఆరోజు రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొంటారని తెలిపారు. 26 వేల టన్నుల చెత్త ఉన్న డంపింగ్ యార్డును కందుకూరులోని జనావాసాలు ఉన్నచోట ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. వందరోజుల్లోనే ఈ డంపింగ్ యార్డును ఖాళీ చేసి ఆ ప్రదేశాన్ని పచ్చని పబ్లిక్ పార్కుగా మార్చి ఇక్కడి ప్రజలకు అందిస్తామని స్పష్టం చేశారు. మార్చి ఒకటి నుంచి కందుకూరు నగరంలో ప్రతిరోజూ వచ్చే 25 టన్నుల చెత్తని తడి, పొడిచెత్తగా వేరు చేసి దూబగుంటలో ఏర్పాటు చేసిన వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌కు తరలిస్తామని ఇక నుంచి ప్రాసెసింగ్ యూనిట్స్ తప్ప డంపింగ్ యార్డు సమస్య ఉండదని, రాష్ట్రంలో డంపింగ్

మిగతా 3లో

# జగన్ పాపమే రాష్ట్రానికి శాపం

### సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

### కూటమి ప్రభుత్వంలో శరవేగంతో అభివృద్ధి

### వేములబండలో ప్రభపై మాట్లాడిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం అని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ నెల 12న రవ్వవారం కొండ గురున్నాథం స్వామి తిరునాళ్ల జరగనుంది. అందులో భాగంగా వేములబండ గ్రామ టిడిపి కార్యకర్తలు విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయని ప్రజా రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంతో జరుగుతున్నాయన్నారు. జగన్ పాపమే రాష్ట్రానికి శాపంగా మారిందని దోచుకోవటం, ప్రశానించిన వారిపై కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి, సంక్షేమం లేదన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చంద్రబాబు పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. ముందుగా గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో డాక్టర్ లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ దంపతులు పూజలు నిర్వహించారు. దర్శి మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యను వేములబండ టిడిపి కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ ఎంపిపి మందలపు వెంకటరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, డిసి అధ్యక్షులు కంచుమాటి శ్రీను, సందడి సుబ్బారావు, టిడిపి నాయకులు దిరిశల శ్రీను, దిరిశల శంకర్, దేవినేని కోటేశ్వరరావు, మామిళ్లపల్లి కోటి, సర్పంచ్‌లు కూరపాటి నారాయణస్వామి, గజ్జెల సుబ్బారెడ్డి, చిమ్మిరి కోటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ లు బద్రి గోపాల్ రెడ్డి, చావా బ్రహ్మయ్య, ఇందూరి పిచ్చి రెడ్డి, మాజీ జడ్పిటిసిలు పాల్, నాగరాజు, బిజ్జం సుబ్బారెడ్డి, గంగినేని శేషగిరి, రెడ్డి మను రాఘవలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల్లో పురోగతి పెంచాలి

### పనిదినాల కల్పనలో లక్ష్యాన్ని చేరుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పనులలో ప్రతి వారం స్పష్టమైన పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. పని దినాల కల్పనలో లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఉపాధి కూలీల మొబిలైజేషన్, సగటు వేతనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేలో రోజు వారి లక్ష్యాలను నిర్దేశించుకుని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టరు స్పష్టం చేసారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందించే సేవలలో నిర్లక్ష్యాన్ని సహించబోమని చెప్పారు. మాపింగ్‌లో లేని రేషన్ కార్డుదారులను గుర్తించడంతో పాటు భూముల రికార్డుల పరంగానూ పరిశీలించి మిస్సింగ్ సిటిజన్స్‌ను మాపింగ్ చేయాలని

మిగతా 3లో

## ఎస్టీ కాలనీలో విద్యుత్ వీధిలైట్లు ఏర్పాటు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సిరిపూడి ఎస్టీ కాలనీలో గత కొంతకాలంగా విద్యుత్ వీధిలైట్లు లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించిన టీడీపీ నాయకులు పంచాయితీ కార్యదర్శి రహంతుల్లా నేతృత్వంలో సోమవారం వీధిలైట్లు రిపేర్లు చేశారు. వీధిలైట్లు లేకపోవటంతో రాత్రి సమయాల్లో వీధుల్లో విష పురుగులు సంచరిస్తుంటంతో కాలనీవాసులు కనీసం నడిచేందుకు భయభ్రాంతులకు గురయ్యారు. పాడైపోయిన వీధిలైట్లు రిపేరు చేసి విద్యుత్ కాంతులు కల్పించటంతో ఆ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు శ్రీహరి, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎస్ఎం రహంతుల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ సంక్షేమ సంఘ యువజన అధ్యక్షులుగా గంగరాజు నియామకం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జిల్లా బిసి సంక్షేమ సంఘం యువజన అధ్యక్షునిగా నగరం మండలం మీసాల వారి పాలెంకు చెందిన బీసీ నాయకులు పచ్చి పట్ల గంగరాజు నియమితులయ్యారు. ఈయన నియమకా పత్రాన్ని రాష్ట్ర యువజన అధ్యక్షులు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతి కుమార్ నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరులో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో క్రాంతి కుమార్ ని కలిసి పూలదండలు దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బొడుగు రాజేష్, గాలి రాజు, నాగరాజు, కొల్లూరి హనుమంతరావు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి హుండీ ఆదాయం రూ.27,94,895



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. హుండీ ద్వారా రూ.27,94,835 లు సమకూరాయి. దీంతో పాటు అదనంగా అన్నదాన హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.91,183లు సమకూరాయి. గత ఏడాది నవంబరు 10వ తేదీ హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.37,41,594లు సమకూరాయి. గతం కంటే ఈసారి రూ. 9,46,699లు తగ్గాయి. హుండీ ఆదాయం లెక్కింపుదేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ప్రసనాంజనేయస్వామి ఆలయ సిబ్బంది, అద్దంకి వాసవి వనితాక్లబ్, యద్దనపూడి మండలం పోలూరు భక్తసమాజం మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు లెక్కింపు జరిగింది. సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలి: ఏఓ లక్ష్మీప్రసన్న



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందటానికి పొలం కలిగిన ప్రతీ రైతు తప్పనిసరిగా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేఇంచు కోవాలని మండల వ్యవసాయాధికారిణి లక్ష్మీ ప్రసన్న అన్నారు.సోమవారం ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ వంటి పథకాలు పొందటానికి14 అంకెలు ఉన్న విశిష్ట గుర్తింపు నెంబర్ చాలా అవసరమని తెలిపారు. రైతుసేవా కేంద్రాల్లో ఈ రిజిస్ట్రేషన్ చేస్తారని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ జిరాక్స్ లతో పాటు ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకుని రావాల న్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రాయితీలు పొందడానికి ఈ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.

# ఉద్యాన పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు మిరప బత్తాయి తదితర ఉద్యాన పంటల్లో సస్యరక్షణ చర్యలు తీసుకుని తెగుళ్ల లేకుండా అధిక దిగుబడి సాధించాలని మండల ఉద్యానశాఖ అధికారిణి కుసుమ అన్నారు. సోమవారం ఉద్యానశాఖ అధ్వర్యంలో మండలంలోని పెదగోగులపల్లె గ్రామంలో రైతుశిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ మిరప పంట పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారిణి కుసుమ మాట్లాడుతూ వ్యక్తిగత నీటికుంటలు తైవాన్ స్ప్రేయర్లు, చిన్న ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు రాయితీపై ప్రభుత్వం ఇస్తున్నట్లు రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రామాంజనేయులు, ఉద్యానశాఖ అధికారులు కుసుమ, యం.అంజలీ భాయి (కనిగిరి), ఉపసర్పంచ్ మిరియం వెంకటేశ్వర్లు, ఉద్యానసిబ్బంది అఖిల్, పర్వీన్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్‌లో గిద్దలూరు విద్యార్థుల ప్రతిభ




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీ విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే ఛాంపియన్షిప్ 2025లో గిద్దలూరుకు చెందిన సిద్ధార్థ కరాటే డు అకాడమీ అఫిలిస్తేడతో సీఐకొకై కరాటే ఇంటర్నేషనల్‌కు చెందిన 11మంది విద్యార్థులు గెలుపొందినట్లు గిద్దలూరు కరాటే మాస్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కరాటే మాస్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 9వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ 2025 నిర్వహించారని, ఆ కరాటే ప్రోగ్రాంకు తన శిష్యులైన 12 మంది విద్యార్థులు హాజరవుగా అందులో 11 మంది గెలుపొంది మెడల్స్ సాధించారని, ఈ విద్యార్థుల్లో మూడు బంగారు పథకాలు ఆరు వెండి పథకాలు రెండు కాంస్య పథకాలు సాధించారని ఆయన తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను సిద్ధార్థ అకాడమీటెక్నికల్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జామినర్ నల్లూరిమోహన్ రావు(బ్లాక్కుబ్ టూ 7త్ డాన్) అభినందించారు.

# కరాటే ఛాంపియన్‌షిప్ విజేతలకు బహుమతులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆదివారం విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం నందు స్పోర్ట్స్ కరాటే -దో అసోసియేషన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ (స్కదాప్) ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్‌లో గిద్దలూరులోని స్ప్రింగ్ బోర్డ్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థినివిద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో పతకాలు సాధించారు. విజేతలను అభినందించడానికి నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు మ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు, దేహ ధారుఢ్యానికి ఉపయోగకరమైందని తెలిపారు. చదువుతో పాటు వివిధ క్రీడలను ప్రోత్సహిస్తున్న స్ప్రింగ్ బోర్డ్స్ స్కూల్ యాజమాన్యానికి అలాగే కరాటే పోటీలలో గెలుపొందిన విజేతలను, కరాటే మాస్టర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, బీజేపీ జిల్లా బీసీ నాయకులు బాదుల్లా తదితరులు విజేతలను అభినందించారు. ఈ పోటీలో పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు బి.రాహుల్ తేజ్.. 10సం.ల బాలుర కుమితే (ఫైట్) విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కటా విభాగంలో పి.వి.మోహనప్రియ, పి. వి.ప్రద్యుమ్నలకు బంగారు పతకాలు, వెంకట నారాయణ, జె.వర్షిణి, టి.మనోజ్ఞలకు రజత పతకాలు, ఎం.నాగ శౌర్య, జె.భవ్యాంశ్ రాంలకు కాంస్య పతకాలు గెలిచారని వారి మాస్టర్ షాషావలి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చైతన్య, ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 3822 మందికి నులిపురుగుల మాత్రలు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ధూళిపూడి తడవర్తి బాపయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులకు ధూళి పూడి పిహెచ్‌సి వైద్యాధికారులు ఆర్. జాన్‌ప్రసాద్, ఎస్‌కె నజీలాపర్వీన్‌లు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. సోమవారం ప్రపంచ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న 19 సంవత్సరాలలోపు విద్యార్థులు 4 వేల మంది ఉండగా వారిలో 3822 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేశామని వారు చెప్పారు. మిగిలిన 178 మంది విద్యార్థులకు ఈ నెల 17వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నామన్నారు. పిల్లలు మట్టిలో ఆటలాడుకోవటంతో చేతి గోళ్ళలో మట్టిచేరి నులిపురుగులు కడుపులోకి చేరతాయని, వ్యక్తిగత శుభ్రతతోపాటు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. తొలుత విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవ గాహ న కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యు డు మద్ది సత్యనారాయణ, ధూళిపూడి పిహెచ్‌సి సిహె చ్‌ఓ ఎస్. బాబురావు, సూపర్‌వైజర్లు త్యాగరాజు, కోటేశ్వరమ్మ, ఎఎన్‌ఎం, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుండెపోటు వచ్చిన మొదటి గంట కీలకం: సిహెచ్‌సీ వైద్యులు

- స్టెమి గుండెకు భరోసా
- రూ.45 వేలున్న టెనెక్టెప్లెస్ ఇంజక్షన్ ఉచితం



నగరం, మేజర్‌న్యూస్: గుండెపోటు లక్షణాలు గుర్తించిన వెంటనే 108 కి ఫోన్ చేసి దగ్గరలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లేక ఏరియా ఆసుపత్రి లేక జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్ళాలని సిహెచ్‌సీ వైద్యులు చెప్పారు. సోమవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్టెమి గుండెకు భరోసా కార్యక్రమంలో గోడపత్రికలను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వారిలో ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడంలాంటి లక్షణాలుంటాయని, ఈ లక్షణాలున్న పేషెంటును మొదటి గంట కీలకమైనందున గంటలోపు ప్రాథమిక పరీక్షలు చేసి రూ.45 వేలు విలువగల టెనెక్టెప్లెస్ ఇంజక్షన్ ఉచితంగా చేసి ప్రాణాలను కాపాడతారన్నారు. అనంతరం అన్ని సర్వజన ఆసుపత్రుల్లో లేక ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ లాంటి చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌సీ వైద్యాధికారులు ఎం. రత్నకుమారి, శామ్యూల్ పాల్‌ప్రదీప్, వై. సౌమ్య, డివి మహేశ్వరరావు, మధుప్రభాకర్, చైతన్య, శాంతకుమారి, యామినీప్రియ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడి తండ్రి అంతిమయాత్రలో ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం బేతపూడి గ్రామస్తుడు తెలుగుదేశం పార్టీ నాయకులు రావి రాజు గోపాల్ రెడ్డి తండ్రి రావి నల్ల కోటి రెడ్డి మరణించగా ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ.ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బృందావనం కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ లో బండ్రెడ్డి రజని పిల్లలకు యూనిట్ పరీక్షలో మంచి మార్కులు సాధించిన వారికి ఎగ్జామ్ పాడ్స్, మిగిలిన వారికి నోట్ బుక్స్ అందించటం జరిగింది. పిల్లలకు బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండాలని సేవా కార్యక్రమంలు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆవులకు వైద్యపరీక్షలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆదేశాలతో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్ కిరణ్ స్మశానవాటిక ఆవరణలో తాత్కాలిక గోసంరక్షణ శాలలో ఉన్న అవులకు వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి అవసరమైన మందులు ఇంజక్షన్ చేయించారు. ఇలాగే ప్రతి వారం ఆవులకు వైద్య పరీక్షలు నిర్వహించి విధంగా చర్యలు తీసుకొంటామని శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గోవు ప్రియులు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం దుకాణాల లాటరీ వాయిదా



బాపట్ల, మేజర్‌న్యూస్: గౌడ కులాల మద్యం దుకాణాల కేటాయింపు లాటరీ ప్రక్రియ వాయిదా పడినట్లు బాపట్ల జిల్లా ఎక్సైజ్ అధికారి జి దేవ దత్తో, ఎక్సైజ్ సీఐ పాలపర్తి గీతిక ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 12 మద్యం షాపులకు లైసెన్సుల జారీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిన్న అనగా సోమవారం జరగవలసిన లాటరీ ప్రక్రియ నిర్వధికంగా వాయిదా పడినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 12 దుకాణాలకు 159 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు.

# భూములను భారత్ పెట్రోలియంకు కట్టబెట్టే ప్రయత్నం విరమించుకోవాలి : మిరియం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నిత్యం పచ్చని పైర్లతో సస్యశ్యామలంగా ఉన్నా కరేడు భూములను ప్రభుత్వం వారు భారత్ పెట్రోలియం వారికి కట్టబెట్టేందుకు పెద్ద కుట్ర జరుగుతుందని 139 బీసీ కులాల జేఏసీరాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. చాప కింద నీరుగా ప్రభుత్వం వారు భారత పెట్రోలియం వారికి వేల ఎకరాలు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అలాంటి ప్రయత్నాన్ని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని ఆయన తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో కరేడు మేజర్ పంచాయతీలో సుమారు 11,500 ఓటింగ్‌తో నియోజక వర్గ గెలుపోటముల నిర్ణయించే శక్తి కలిగిన గ్రామాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నించటం ఏమిటని ప్రశ్నించారు.కొన్ని వేల ఎకరాల్లో వేరుశెనగ పంటతో ఏడాదికి రెండు పంటలు పండిస్తూ జీవనాన్ని సాగిస్తున్నరైతులకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఏ మూలకు సరిపోతుందని, కూరగాయలు సాగు చేస్తూ వేల రూపాయలు సంపాదిస్తున్న కుటుంబాలు వీధుల పాలవుతాయని, ప్రభుత్వం ఆలోచనను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు భారీ



స్థాయిలో చేయడం జరుగుతుందని ప్రభుత్వానికి ఆయన తెలిపారు. ముఖ్యంగా భారత్ పెట్రోలియం వారికి ప్రభుత్వం వారు భూమిని కేటాయించాలి అనుకుంటే నిరుపయోగంగా ఉన్నా వేల ఎకరాల ఫారెస్ట్ భూములను కేటాయించాలని శ్రీనివాసులు తెలిపారు.

# గ్రామాలు పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మండవ శివానంద రావు, గ్రామ కార్యదర్శి సురేష్‌ల పర్యవేక్షణలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనందం మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఎఎల్‌ఓ మీజర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అన్ని ప్రాంతాల్లో సైడ్ కాలువల నందు మరియు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో పరిశుభ్రతగా ఉండుటకు సంబంధిత మందులను పిచికారి చేయించారు. డాక్టర్ ఆనందమోహన్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖకు సహకరించి గ్రామాల్లో పరిసర నివాస ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండకుండా, పరిశుభ్రంగా ఉండుటకు సహకరించవలసిందిగా కోరారు.



## ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీని ప్రారంభించిన ఎంపీడీవో

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య పరిధిలో వైద్య అధికారి డాక్టర్ ఎస్పీ బాలయ్య ఎంపీడీవో ఈశ్వరమ్మ తో కలిసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను సోమవారం మింగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్‌వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల మరియ వెలుగొండ గురుకులం విద్యార్థులతో కలిపి మొత్తం 3142పిల్లలు, విద్యార్థులకు గాను 3089మందికి ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మింగించినట్లు వైద్యాధికారి బాలయ్య తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 98 శాతం పిల్లలకి మాత్రలు పంపిణీ చేసి విజయవంతం చేశామన్నారు. మిగిలిన పిల్లలకు ఈనెల 17 న నులిపులుగా నివారణ మాత్రలను మింగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ శైలజ ,హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి ,ఏఎన్‌ఎంలు అంగనవాడి కార్యకర్తలు, ఆషా కార్యకర్తలు పాఠశాలల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో జాతీయ నులి పురుగుల దినోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లిలో ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు అధ్యక్షతన స్టూడెంట్స్‌తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యం.పి.డి.ఓ మెడబలిమి రాజేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోజూ ఆహారం తీసుకునే సమయంలో, బాత్రూమ్‌ను ఉపయోగించి నప్పుడు గోరువెచ్చని నీరు, సబ్బుతో చేతులను పరిశుభ్రం చేసుకోవాలని, వేలుగోళ్లను ఎప్పటికప్పుడు పెరగకుండా కత్తిరించుకోవాలని, రోజుకు రెండుసార్లు స్నానం చేసి పరిశుభ్రమైన దుస్తులు ధరించాలని తెలియజేశారు. ప్రాథమిక వైద్యశాల వైద్యులు యస్.జయ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రతను పాటించకపోవడం వలన శరీరంలోకి నులి పురుగులు చేరి, ముఖ్యంగా రాత్రి సమయంలో, మలద్వారం చుట్టూ దురద, నిద్ర పోవడంలో ఇబ్బంది, కడుపు నొప్పి మొదలైన సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ప్రాథమిక వైద్యశాల సిబ్బంది స్టూడెంట్స్ అందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎం.ఈ.ఓ. జె.సుబ్బయ్య, ఈ.ఓ.ఆర్.డి కె.శ్రీనివాసరావు, వైద్యులు ఏ.హర్షవర్ధన ఆదిత్య, పంచాయతీ సెక్రటరీ కె.మాల్యాద్రి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చెంచుకుంట గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను దోర్నాల మండలంలోని కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెంచుకుంట గిరిజన గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ప్రోగ్రాం సందర్భంగా పిల్లలకు అల్బెండోజోల్ మాత్రలు మింగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్.రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, సూపర్వైజర్ రాఘవేంద్ర రావు, ఆరోగ్య కార్యకర్త, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 99శాతం విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ



పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య వైద్యులు డాక్టర్ సుగున్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను సోమవారం మింగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్ వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల పరిధిలోని మొత్తం 3,003 పిల్లలు, విద్యార్థులకు గాను 2973 మందికి ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మింగించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.సుగుణ్ కుమార్ తెలిపారు.

సోమవారం మండలంలోని ఉన్న గుర వాయపాలెం పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసి వారితో మింగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 99% పిల్లలకి పంపిణీ చేసి విజయవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. ఎం. సుగున్ కుమార్, మెడికల్ స్టాప్ లేళ్ళ శ్రీనివాసరెడ్డి, ఏఎన్‌ఎం పవన కుమారి, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా నెట్ బాల్ జూనియర్ జట్లు ఎంపిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా నెట్ బాల్ జూనియర్ జట్లు (బాలురు బాలికలు) ఎంపిక తేదీ ఈ నెల 11వ తేది మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల దొనకొండ నందు నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.కృష్ణారెడ్డి, కార్యదర్శి ఐపి రాజు తెలియజేశారు. ఈ ఎంపికలో పాల్గొనే బాలబాలికలు 19 ఏళ్ల లోపు ఉండాలి. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు స్టడీ సర్టిఫికేట్‌తో హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన జట్లు ఈ నెల 16 నుండి రావులపాలెంలో (ఈస్ట్ గోదావరి) జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.



## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు నూలి పురుగుల గురించి విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ఆల్ బెండాజోల్ మాత్రలు మ్రింగించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నులి పురుగుల వలన కలిగే ఇబ్బందులు, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు పరిశుభ్రత గురించి తెలియ జేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యస్.వి.నారాయణ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్ వైసర్ కే.ఇజ్రాయేల్, హెల్త్ అసిస్టెంట్‌లు ఏ.భరత్ భూషణ్, జే.వెంకటేశ్వర రెడ్డి, ఏ.యన్.యం కె.నాగలక్ష్మి, ఆశా కార్యకర్త పి.రాణెమ్మలు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగం



పొదిలి, మేజర్‌న్యూస్: నులిపురుగు నివారణకు ఒకటి నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం ఎంతో ప్రయోజనం కలిగిస్తాయని వైద్య ఆరోగ్య శాఖ డి ఆర్ శరత్ చంద్ర అన్నారు. కేజీబీవీలో విద్యార్థినిలకు ఆల్బెండజోళ్ళు మాత్రమే మింగించే కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈ మాత్రలు మింగించడం జరుగుతుందని, చేతులు శుభ్రం చేసుకోవడం,నులి పురుగుల నివారణ మాత్రలు మింగటం వల్ల విద్యార్థుల ఆరోగ్య మెరుగుపడుతుందన్నారు. ప్రతి 6 నెలలకి ఒకసారి తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని లేక పోతే రక్తహీనత వస్తుందని తెలియచేశారు. కేజీబీవీలోని మొత్తం 198 మంది పిల్లలకి నులిపురుగులు మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అనురాధ, ఏఎన్‌ఎం విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

# ధ్వజస్థంభం ప్రతిష్ఠ పూజల్లో ఎమ్మెల్యే ఉగ్ర





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీగణపతి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ ఉత్సవాల సందర్భంగా సోమవారం ధ్వజస్థంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్వజస్థంభానికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల జైగణేష్ నామజపంతో ధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం నిర్వాహకులు, గ్రామపెద్దలు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లిశ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి ఎన్.సి.మాలకొండయ్య, గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి, వైస్ ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్యాలసుబ్బారెడ్డి, పాలగుళ్ల మోహనరెడ్డి, సమ్మన రమణయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, పలు వురు నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దేవస్థానం ముఖద్వారం ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో తిరుమలకొండపై వెలసిన అతిపురాతన చరిత్రకలిగిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాధస్వామి దేవస్థానంనకు వెళ్లేరహదారిలో ముఖద్వారంను సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ముందుగా గ్రామస్థులు ఎమ్మెల్యే ఉగ్రకు పూలస్వాగతం పలికారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాధస్వామి ముఖద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్యాల సుబ్బారెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు, నాయకులు ఎన్.సి.మాలకొండయ్య, జి.రామచంద్రారెడ్డి, గంగిరెడ్డి రామకృష్ణారెడ్డి, మోహనరెడ్డి, నారాయణఆచారి, పలువురు మండల టిడిపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో సీఎం సహాయనిధి క్రింద 8 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.13,81,500ల చెక్కులను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడిన వారికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో ఉపయోగపడు తున్నాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి కింద చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి లబ్ధిదారులు కృత్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా సీతారామాలయం ప్రారంభోత్సవం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పెద అంబడిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాలయ ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గత మూడు రోజులుగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆలయ శిఖర కలశ స్థాపన, హెూమాలు మంత్రోచ్ఛారణల మధ్య సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం జరిగింది. ఆలయ ప్రాంగణంలో పూర్ణకుంభం,పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థ,అన్న ప్రసాదాలను అందజేశారు. అంబడిపూడి గ్రామ కమిటీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. గ్రామంకు వచ్చిన భక్తులకు మంచి మర్యాదలతో భక్తులను ఆకట్టుకున్నారు. గ్రామమంతా జైశ్రీరామ్ అనే నామస్మరణతో మారుమోగింది.

# రైస్‌మిల్లుపై విజిలెన్స్ అధికారులు దాడులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేంపాడులోగల రైస్ మిల్లులో విజిలెన్స్ అధికారులు సోదలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమేంట్ ఎస్‌పి కె.శ్రీనివాస రావుకి రాబడిన సమాచారం ప్రకారం, వారి ఆదేశాల మేరకు ముండ్లమూరు మండలంలోని వేంపాడు గ్రామం నందు, శ్రీ వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్ నందు ఎటువంటి అనుమతులు లేకుండా కల్తీ పశువుల దాణా(తవుడు) తయారీ చేస్తున్నారు అనే సమాచారముతో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమేంట్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ, తూనికలు కొలతలు, లేబర్ డిపార్టుమెంటు వారితో కలసి గోడౌన్‌లో తనిఖిలు నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ వారు దాణా సాంపిల్స్ ని సేకరించి వీబీఆర్ఐ విజయవాడ ల్యాబ్ కి పంపిస్తున్నట్లు తెలిపారు. గోడౌన్‌లో ఉన్న సుమారు 900 బస్తాలను (ఒక బస్తా 50 కేజీ) సీజ్ చేశారు. తూనికలు కొలతల డిపార్టుమెంటు వారు ఎలక్ట్రానిక్ వెయిఫింగ్ మెషిన్‌కి స్టాంపింగ్ లేనందున మెషిన్‌ని సీజ్ చేశారు. లేబర్ డిపార్టుమెంట్ లేబర్‌కి సంబంధించి కనీస వేతనం ఇవ్వడం లేదని సంస్థకు సంబంధించిన రికార్డ్‌లు ఏమి లేకపోవుట గుర్తించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎడి డాక్టర్ పురుషోతం రాజు, డాక్టర్ ఎం.విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సిఐ ఎన్.రాఘవ రావు, డి.సి.టి.ఒ బి.రామ రావు, ఎస్‌ఐ జి.నాగేశ్వర రావు, లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ మోహిసిన, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ టి.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గడికోట పంచాయతీ, విట్టాముసురు పల్లె గ్రామంలో శ్రీశ్రీ పోలేరమ్మ అంకాలమ్మ తిరునాళ్ళ మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యేకి గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మందగిరి రంగస్వామి, తుమ్మలపల్లె వెంకటేశ్వర్లు, సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ పోటీలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ జడ్పిటీసి సభ్యులు కీర్తిశేషులు పులి వెంకట రమణారెడ్డి జ్ఞాపకార్థం కనిగిరి కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ ఇన్విటేషన్ టోర్నమెంట్ ఉత్కంఠంగా ఆదివారం రాత్రి ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. రెండు రోజుల పాటు జరిగిన పోటీలు ఆదివారం రాత్రి ఫైనల్ మ్యాచ్‌తో ముగిశాయి.యువకుల డబుల్స్‌లో గుంటూరు, కనిగిరి జట్లు పోటీపడగా, గుంటూరు జట్టు విజయం సాధిం చింది.45 సంవత్సరాలు పైబడిన మిక్స్‌డ్ డబుల్స్: నరసరావుపేట, గిద్దలూరు జట్లు హెూరాహెూరీగా తలపడగా, గిద్దలూరు జట్టు విజయం సాధించింది. 55 సంవత్సరాలు పైబడిన మిక్స్‌డ్ డబుల్స్: ఒంగోలు, పొద్దుటూరు జట్లు పోటీపడగా, పొద్దుటూరు జట్టు గెలిచింది. 65 సంవత్సరాలు పైబడిన మిక్స్‌డ్ డబుల్స్ గుంటూరు, కనిగిరి జట్ల మధ్య జరిగిన రసవత్తర పోటీలో గుంటూరు జట్టు విజయం సాధించింది. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను పులి వెంకట రమణారెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పులి లక్ష్మి, పులి రాధాకృష్ణారెడ్డి, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి దంపతులు అభినందించి అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు జీకే మోహన్ రెడ్డి, గుత్తి శ్రీధర్, ఇతర క్రీడాకారులు, టెన్నిస్ నిర్వహకులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో ఆరోగ్యంపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.భరణి కుమార్, వెల్ నెస్ కోచ్, వారి సిబ్బంది గ్రంథాలయంకు వచ్చిన పాఠకులకు ఫ్రీ బాడీ ఫ్యాట్, బియంఐ చెకప్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బి.భరణి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఒంగోలులో లైఫ్ స్టైల్ డే అనే ప్రోగ్రాం జరుగుతుందన్నారు. బిపి, షుగర్, గ్యాస్ ట్రబుల్, థైరాయిడ్‌లు అనే వ్యాధులు రావటానికి కారణం, మనం తీసుకొనే ఆహారం, మన జీవన విధానంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి అనే దానిమీద అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ఉప గ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ ఆరోగ్యంనకు సంబంధించిన మంచి కార్యక్రమం గ్రంథాలయంలో ఏర్పాటు చేసి, సిబ్బందికి, పాఠకులకు ఉచిత బాడీ ఫ్యాట్, బియంఐ చెకప్ చేయటం, మన ఆరోగ్యంను ఎలా కాపాడుకోవాలి, మన జీవన విధానం ఎలా మార్పు చేసుకోవాలి అనే విషయాలు హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం ద్వారా తెలియజేసినందుకు మంచి కార్యక్రమం గ్రంథాలయంలో ఏర్పాటు చేసినందుకు వెల్నెస్ కోచ్ భరణికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం సిబ్బంది ఆదిలక్ష్మి, నాగేశ్వరి, పవన్, పాఠకులు పాల్గొన్నారు.

# గుంటుపల్లి చందుకు నంది అవార్డు



మార్టూరు, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఎన్టీఆర్ ఆడిటోరియంలో మోర్ధు ఫౌండేషన్ 28వ వార్షికోత్సవం, ఇంటర్నేషనల్ ఫిలిం అవార్డ్ వేడుకలలో అమ్మ ఆశ్రమం సేవలను గుర్తించి ఆశ్రమం అధ్యక్షుడు గుంటుపల్లి చెందుకు నంది అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డు అందజేసిన మోర్డు సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ వంశి టీవీ వంశీకృష్ణకు మనం ఫౌండేషన్ చక్రవర్తికి అవార్డు గ్రహీత గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# నులిపురుగుల నివారణతో చిన్నారుల్లో ఉల్లాసం: డాక్టర్ గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: నులిపురుగుల నివారణతో చిన్నారుల్లో ఉల్లాసం వెల్లివిరుస్తుందని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గొట్టిపాటి జయసింహ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం గొరకాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జయ సింహ మాట్లాడుతూ శరీరంలో నిగూఢమైన నులిపు రుగుల విషయంలో చిన్నారుల తల్లితండ్రులు అప్రమ త్తంగా ఉండాలన్నారు. తీసుకున్న పౌష్టికాహారం జీర్ణం అయి, శరీరానికి అందాలంటే లోపల ఉన్న నులిపు రుగుల్ని బయటకు పంపించాలన్నారు. ఈవిషయాన్ని ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దన్నారు. పట్టణ పరిధిలో మొత్తం 13600 మంది చిన్నారులకు నులిపురుగుల మందులు వేయాల్సి ఉండగా 12,150 మందికి అందిం చారు. గ్రామీణంలో మోదేపల్లి పీహెచ్సి, కో లొకేటెడ్ ఆసుపత్రి పరిధిలో మొత్తం 4833 మందికి బిళ్లలు అందించాల్సి ఉండగా 4687 మందికి అందించారు. కో లొకేటెడ్ ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం శ్రీహర్ష ఆధ్వర్యంలో చక్రాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద చిన్నారులకు బిళ్లలు అందించారు. కార్యక్రమా లలో గొరకాయపాలెం, చక్రాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.సుజాత, కేవి శ్రీని వాసరావు, ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎ లు సిబ్బంది పాల్గొన్నారు.

# వెట్టిచాకిరి నిర్మూలనకు మనందరం కృషి చేయాలి

## ఒంగోలులో వెట్టిచాకిరి నిర్మూలన దినోత్సవ అవగాహన ర్యాలీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్






ఒంగోలు, మేజర్‌న్యూస్: వెట్టి చాకిరీ నిర్మూలనకు మనందరం కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థులతో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీని, ప్రచార వాహనాన్ని ప్రకాశం భవనం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1976వ సంవత్సరం ఫిబవరి 9వ తేదీన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం అమలులోనికి వచ్చిందన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఫిబవరి 9వ తేదీని వెట్టి చాకిరీ నిర్మూలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు వెట్టి చాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే, జిల్లాలో వెట్టి చాకిరీకి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా ఒక ప్రచార వాహనం కూడా ఏర్పాటు చేశామన్నారు. వెట్టి చాకిరీ చట్టప్రకారం నేరం అన్నారు. దీనిని ఎవ్వరూ ప్రోత్సహించరాదని కలెక్టర్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరీ నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీదేవి, డి.ఎం.హెచ్.ఓ వెంకటేశ్వర్లు, డి.ఈ.ఓ కిరణ్ కుమార్, డి.ఎస్.ఓ పద్మశ్రీ, డి.సిపి ఓ. దినేష్ కుమార్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రియాంక, శ్యామ్, సార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్ కుమార్, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కొణిజేడు కొండలను అక్రమార్కుల చెర నుంచి కాపాడండి

## 'మీకోసం'లో కొండేపి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొణిజేడు కొండలను అక్రమార్కుల చెర నుండి కాపాడాలని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రకాశం భవనంలోని మీకోసం కార్యాలయం లో జిల్లా అధికారులకు వినతిని అందజేశారు. అర్జీరూపంలో వివరించారు. కొండేపి నియోజకవర్గంలోనే టంగుటూరు మండలం కొనిజేడులో అక్రమ మైనింగ్ ట్రావెల్ తవ్వకాలు జరుగుతుందని వాటిని అరికట్టడానికి ఒంగోలు కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ ఓబులేసును కలిసి వినతి పత్రం తాను పర్యటించిన వివరాలు, పత్రికలలో వచ్చిన కథనాలు సమర్పించారు. రాత్రి పగళ్ళు తేడా లేకుండా పదుల సంఖ్యల్లో టిప్పర్లుతో అనుమతులు లేని అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేసి ప్రభుత్వ ఆస్తులు కొల్లగొడుతున్నారని, పర్యావరణాన్ని మంటకలుపుతు న్నారని, పెద్ద పెద్ద గుంటలు చేసి వర్షాకాలంలో వాటి లోకి నీరు చేరి పశువులు రైతులు పసిపిల్లలు అందులో పడి మృత్యువాత పొందే ప్రమాదం ఉందని తెలిపారు. మైనింగ్ జరిగిన ప్రదేశాన్ని తాను సందర్శించానని సతీష్ తెలిపారు. నేను వెంటనే రెండు టిప్పర్లు హడావుడిగా సీజ్ చేసి జిల్లా రవాణా కేంద్రంలో పెట్టారు. రోజు పదుల సంఖ్యలో టిప్పర్లలో తరలిపోతూ ఉంటే కేవలం రెండు బండ్లు సీజ్ చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. మైనింగ్ చెక్పోస్ట్ ఉన్న అలంకారప్రాయం మాత్రమేనని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సతీష్ తెలియ జేశారు. వివరాలన్నీ విన్న డిఆర్ఓ ఓబులేసు సంబంధిత మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్‌కు విష యాన్ని అప్పగించారు. అనంతరం మైనింగ్ డిడి టి.రాజశేఖర్ తాను ఇచ్చిన వివరాలన్నీ తీసుకొని అక్రమార్కులు చర్యల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. నామమాత్రం తనిఖీలు ఉండి మైనింగ్ మళ్లీ జరిగితే రాష్ట్ర ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తానని కాంగ్రెస్ నాయకులు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగే అక్రమ మైనింగ్ విషయాలు కూడా అధికారుల దృష్టికి సతీష్ తీసుకువెళ్లారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ, సిపిఐ నగర సమితి అధ్యర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఏండ్ల తరపడి పేదల సొంత ఇంటి కల. కలగానే ప్రభుత్వాలు పాలకులు మిగిల్చారు. వేరే వేరే జిల్లాల నుండి బ్రతుకు దెరువు కోసం వచ్చి ఆటో కార్మికులు గాను, ముఠా కార్మికునిగాను, రకరకాల పనులు చేసుకొని జీవించే పేద వానికి 2 సెంట్లు స్థలము ఇవ్వటానికి పాలకులు అధికారులు శ్రద్ధ చూపటం లేదని, అగ్రవర్గాలకు పెట్టానదారులకు, ప్రభుత్వ భూములు కట్టపెడుతున్నారని ఈ పాటేకే ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని ఉన్న కార్మికనగర్, దత్తాత్రేయకాలనీ, సరళదేవి నగర్‌లకు పట్టాలు ఇవ్వాలని నగరంలో పేదలను గుర్తించి ఇండ్లస్థలాలు ఇవ్వాలని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు సిపిఐ పార్టీ పేదలకోసం పేదలకు అండగా ఉంటుందని ప్రతి లబ్ధిదారులు లకు ప్రస్తుత గవర్నమెంట్ ఇచ్చిన జీవోల ప్రకారం 2సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తహసీల్దార్ పేదల పక్షాన కాకుండా వ్యాపారుల పక్షాన ఉంటున్నాడని, పేదల గురించి మాట్లాటం లేదని ఇనాం భూమి పెత్తన దారులకి కట్ట పెడుతూ పేదలను ఇబ్బంది పెడుతున్నారని విధానం మార్చుకొని పేదలకు సహాయ చేసే విధంగా ఉండాలన్నారు. తదుపరి తహసీల్దార్ ధర్నా వద్దకు వచ్చి పేదలను గుర్తిస్థామని, గతంలో ఇచ్చినా పట్టాదారులలో అనర్హలను తొలగించి అర్హులైన వారికీ 2సెంట్లు ఇస్తామని వ్యక్తి గత అర్జీలు తీసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సినీయర్ నాయకులు ఎస్‌డి సర్దార్, సలార్ పూలేరయ్య, ప్రమీల, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మానుష్యంగా ఎస్సీ వసతిగృహం : కలెక్టర్‌కు ఫిర్యాదు




కంభం, మేజర్‌న్యూస్: అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ వసతిగృహంలో చదువుకుంటున్న ఎస్సీ పిల్లలకు వార్డెన్ సరిగా తిండి పెట్టక కడుపు మాడ్చుతున్నారని అందువలన పిల్లలు వసతిగృహంలో ఉండకుండా ఇండ్లకు వెళుతున్నట్లు చేస్తున్నారని వసతిగృహం వార్డెన్ వర్కర్స్ పిల్లల ఇండ్ల వద్దకు వెళ్లి ఈకేవైసీ చేయించుకొని ప్రభుత్వం నుండి వచ్చే సరుకులు బియ్యం అమ్ముకొని దొంగ బిల్లులు చేసుకుని సంపాదించుకుంటూ ఎస్సీ పిల్లలకు అన్యాయం చేస్తున్నారని ఈ విషయం మీద పలు దినపత్రికలు వార్తలు వేశాయన్నారు. మీరు విచారణ జరిపి ఆ వసతిగృహం వార్డెన్‌పై, వర్కర్స్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కాటమాల చెన్నకేశవరావు కలెక్టర్ తమీమ్ అన్సారీయాకి ఫిర్యాదు చేశారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## -డాక్టర్ సుందర్ ప్రసాద్ -

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిశుభ్రంగా ఉన్నప్పుడే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని కరవాది ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సుందర్ ప్రసాద్ తెలియజేశారు. జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి పరిధిలోని ఉన్న 12 సచివాలయాల్లో 01-19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందజేశారు. కరవాదిలోని జెడ్పీ హైస్కూల్లోని 9వ తరగతి విద్యార్థులకు డాక్టర్ సుందర్ ప్రసాద్ ఆల్బెండోజోల్ మాత్రలను మింగించారు. అనంతరం ఆల్బెండోజోల్ మాత్రలు మింగడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ప్రతీ రోజు మన దిన చర్యలో ప్రతీ ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలి. భోజనం చేసే ముందు, చేసిన తర్వాత చేతులు బాగా శుభ్రం చేసుకోవాలి, అదే విధంగా మల విసర్జన చేసిన తర్వాత చేతులు శుభ్రంగా చేసుకుంటే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకున్న వాళ్ళము అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారెడ్డి, సెక్రటరీ పూర్ణ, ఏఎన్ఎం వెంకట సుబ్బమ్మ, ఆశా లక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, సిబ్బంది ఉన్నారు.





# రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్స్ డైరీ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లుని సన్మానించి అసోసియేషన్ దయనందిని క్యాలెండరును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన పి.ఎం సూర్యఘర్, ఘెం కుసుమ్‌పై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ కె.అంజిరెడ్డి, బ్రాంచ్ ట్రెజరర్ కె.వి.పాండు రంగారావు, ఎస్టాబ్లిషమెంట్ సెక్రటరీ యుమ్.దామోదర్, పి.శ్రీనివాసులు, జి.వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎంపిపి సావిత్రిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగం గుంట్ల యూపి స్కూల్‌ను సందర్శించిన ఎంపిపి గాయం సావిత్రి అనంతరం రికార్డులను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. ఈ మాజీ ఎంపిపి గాయం బలరామి రెడ్డి, వైస్ ఎంపిపి కొదమల బెంజిమెన్ సర్పంచ్ మద్ది రత్తాలు, మద్ది తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి రూతమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతన ఈవో నారాయణరెడ్డిని సన్మానించిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పార్వతీ సమేతంగా నిర్మ మహేశ్వర స్వామి దేవస్థానం కార్యా నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నర్రా నారాయణరెడ్డిని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువలు కప్పి సత్కరించారు. కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు సామి రాజా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పండుగ జరుపుకొనుటకు తగు సూచనలతో ఈవోతో ముచ్చటించారు.

## బారా యిమామ్ అకాలమరణం బాధాకరం: మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ జిలాని తండ్రి బారాయిమామ్ అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. బారాయి మామ్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుమారుడు జిలానితో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. టీడీపీలో తన వెన్నంటే ఉండి పార్టీ బలోపేతానికి పాటుపడ్డారని కొనియాడారు. బారాయిమాం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్యార్థిస్తున్నట్లు కదిరి తెలిపారు.

## నారాయణ స్వామి దేవస్థానం ఆదాయం రూ.2,22,713లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.2,22,713లు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టికెట్ల విక్రయంద్వారా రూ.54,980లు, లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా రూ.22,480లు, దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి రూ.5,116లు, శాశ్వత అన్నదాన పథకానికి రూ.1,21,089 లు, పంచామృత అభిషేకం విరాళాలు రూ.19,048లు వచ్చినట్లు ఇఓ తెలిపారు. శాశ్వత అన్నదాన పథకానికి మండలంలోని చింతపూడు గ్రామపంచాయతీ మాజీసర్పంచ్ ముప్పాళ్ల నరసింహరాజు, జయసుధ దంపతులు రూ.10,116లు వ్యవస్థాపక ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో చదువుతున్న విద్యార్థులకు పోలీస్ శాఖ వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ హాజరై విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, ర్యాగింగ్, బాల్య వివాహాలు, డ్రగ్స్, సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్ తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ దుశ్శాలువాలతో పిచ్చయ్యను సన్మానించి అభినందించారు. ఈ ప్రాంతం వాసికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. అలాగే భవిష్యత్తులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం లో భాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థుల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో బి మరియమ్మ, సిహెచ్ ఓ పద్మావతి, స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

# మీకోసంలో ప్రజా అర్జీల స్వీకరణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మండలంలో ఉండే వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుండి వచ్చే అర్జీలను స్వీకరించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో విధి విధాన పరమైన సేవలను ప్రజలకు అందించడంలో మీకోసం కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది అధికారులు మాత్రం ఈ కార్యక్రమాన్ని నీరు గారే పరిస్థితికి దారితీస్తున్నారు. మండల ఎలక్ట్రికల్ ఏఈ, విద్యాశాఖ, వైద్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్, పశు వైద్య శాఖ, మండల వెలుగు ఏపీఎం అధికారులు కార్యక్రమానికి హాజరు కాలేదు. మరి ముఖ్యంగా సోషల్ ఫారెస్ట్ తరఫున ఇప్పటివరకు ఒక్కసారి గాని ఒక్క అధికారి హాజరు కాకపోవడం మరి విడ్డూరంగా ఉంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా వారి శాఖల విధులపై అలసత్వం చూపుతూ ప్రజా అర్జీలను పరిష్కరించలేని అధికారులు మా మండలంలో ఎందుకు అన్నట్లుగా ప్రజలు పెద్ద ఎత్తున అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండుటెండలకు లెక్కచేయకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చి అర్జీలు ఇద్దామంటే సంబంధిత అధికారులు కరువయ్యారంటూ వారి ఆవేదనను వెల్లపుచ్చుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పర్వేక్షించి తర్లుపాడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమంలో సంబంధిత అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా తగు చర్యలు తీసుకుంటారని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, టి.సుకుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ కృష్ణవేణి, మండల హౌసింగ్ ఏఈ నిర్మల్ బాబు, అగ్రికల్చర్ ఏఇఓ దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్‌టి ప్రసాద్‌కి అభినందనలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 43వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథెటిక్స్ పోటీలు అనంతపూర్‌లో ఈనెల 8వ తేదీన నుంచి 9వ తేదీ వరకు నిర్వహించినట్టు జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మెడల్స్ సాధించిన ఉపాధ్యాయులకు అభినందన సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్‌టి ప్రసాద్‌కు షార్ట్ పట్టేలో సిల్వర్ మెడల్ జావలిన తోలు సిల్వర్ మెడల్ డిస్కస్ డిస్కస్ తోరోలో సిల్వర్ మెడల్ నాలుగు ఇంటూ 100లో నిలయంలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. మార్చి నెలలో జరగబోయే జాతీయస్థాయి మాస్టర్ అథెటిక్స్ బెంగళూరులో నిర్వహిస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మెడల్స్ సాధించిన ప్రసాద్‌ను పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్రవదన్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు.

## 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యపై సమీక్ష



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునిక చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతలం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావడంతో జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఇది వ్యవసాయం రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహతల కార్యక్రమం రైతులకు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలు వీటిపై ముఖ్య అంశాలపై అవగాహన కూడా కల్పించడం జరిగిందన్నారు ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపు పని చేస్తుందని మరోసారి గుర్తు చేశారు. పూర్తి వివరాలు రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్ రెడ్డి తెలిపారు.

## ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యతో వ్యవసాయ సేవలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అగ్రికల్చర్ ఏవో జవహర్ నాయక్ అన్నారు. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమ నిర్వహించారు. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది. గ్రామ సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వో సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది. నమోదు విధానం రైతులు వారి ఆధార్ నెంబర్ , ఆధార్ అనుసంధారిక ఫోన్ అందుబాటులో భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

## ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ వినతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ మండల కార్యదర్శి యస్‌పివై పెదమస్తాన్ మండల డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వస్థలాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళపట్టాలు మంజూరు చేసి ఇవ్వాలని అదేవిధంగా భూమిలేని నిరుపేద రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి మండలంలోని అన్ని గ్రామపంచాయితీల పరిధిలో ఇంటిస్థలాలు లేని పేదలందరికి స్థలాలు భూమిలేని పేదలకు భూమి ఇప్పించగలరని కోరుతూ సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో నులిపురుగుల దినోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రం 412 జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకుని ఒక సంవత్సరం నుండి 5 సం.ల పిల్లలందరకి ఆబెండజోల్ టాబ్లెట్లు మ్రింగించడం జరిగింది పిల్లలందరికి (హ్యాండ్ వాష్) చేతుల పరిశుభ్రత గురించి తెలియజేయటం జరిగింది. తదుపరి త్రినిటి స్కూల్ వెళ్ళి అక్కడ పిల్లలకి హ్యాండ్ వాష్ గురించి తెలియజేసిఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 400 యంజి మాత్రలను పిల్లలకు మ్రింగించటం జరిగింది. ఈ కార్యక్రమం లో పీహెచ్ సూర్యకుమారి, ఏ.ఎన్.ఎం పద్మావతి, అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి దేవి, ఆశా వర్కర్ సుకన్య, ఆయా మరియమ్మ పాల్గొన్నారు.

## హెల్మెట్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన రవాణా శాఖ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు సెంటర్ వద్ద 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి ఆదేశానుసారం సోమవారం బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి,సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అంకమ్మరావు, కిషోర్ బాబు, సంయుక్తంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్‌లో భాగంగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా రోడ్డుపై తిరుగుతున్న వాహన చోదకులను ఆపి తనిఖీ చేసి వారి వద్ద సరి అయిన పత్రాలు లేకపోవడం ఇద్దరిని మించి ఎక్కించుకొని వాహనం నడపడం వంటి వారిని ఆపి స్పెషల్ కౌన్సిలింగ్ ఇచ్చి అపరాధ రుసుము విధించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీని విమర్శించే స్థాయి మీదా: అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: టీ అమ్మిన చాయ్ అమ్మిన ప్రపంచాన్ని శాసించే స్థాయి ప్రధాని నరేంద్ర మోడీది అని ఏళ్ల తరబడి దేశాన్ని పాలించిన దేశ రాజధాని ఢిల్లీలో ఒక్క అసెంబ్లీ సీట్ కూడా గెలవలేని చరిత్ర మీది మీరా నరేంద్ర మోడీని విమర్శించేది అని భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు ప్రధాని మోడీని రాజకీయ దురుద్దేశంతో విమర్శించారని ఇలాంటి శవ రాజకీయాలు నీచ రాజకీయాలు కాంగ్రెస్కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు మీ కింద ఉండే నలుపు మీరు చూసుకోకుండా ఎదుటి వారి కింద ఉండే దానిని చూడ్డం సిగ్గుచేటు అని అన్నారు. బిజెపి పార్టీని పార్టీ నాయకులను విమర్శించే స్థాయి మీది కాదని మీ స్థాయి దిగజారిపోయింది అనే విషయాన్ని గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



## తహసీల్దార్, సిఐ, ఎస్ఐలకు సన్మానం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్, సిఐ వై.రామారావు, ఎస్ఐ మురళీను కాకతీయ కమ్మ సేవా సంఘం 2025 నూతన కమిటీ ఘనంగా సన్మానించింది. తహసీల్దార్ శ్రావణ్ కుమార్, సిఐ రామారావు, ఎస్ఐ మురళి ఉత్తమ అవార్డులు అందుకున్న సందర్భంగా వారిని సోమవారం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్మసేవ సంఘము అధ్యక్షులు గుర్రం ప్రసాద్, ఉపాధ్యక్షులు గోనుగుంట్ల శ్రీధర్, కార్యదర్శి మాణికొండ మల్లిఖార్జున రావు, ట్రెజరర్‌లు కొర్రపాటి హనుమంతరావు, తిరుపతి స్వాములు, మండాది సుబ్బారావు, చంద్రా శ్రీనివాసరావులు పాల్గొని తహసీల్దార్, సిఐ, ఎస్ఐలను ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు నులిపురుగులు మందులు పంపిణీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు నులి పురుగులు నివారణకు మందులు పంపిణి చేశారు. 93శాతం మంది విద్యార్థులకు నులిపురుగు నివారనా మాత్రలు పంపిణి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా మొత్తం 4330 మందికి గాను 4048 మందికి మాత్రలు సిబ్బంది అషాలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని సఫలీకృతం చేశారని తెలిపారు. పోలవరం గ్రామంలో ఎ.ఎన్.యం సుమతి, ఆశాలు మాలెంపాటి శ్రీలత, ఎన్.రజని, ఎన్.రూతు మేరీ విద్యార్థులకు నులి పురుగులు నివారణకు మందులు వేశారు. ఈ కార్యక్రమంలో రాజు, ఎంపీహెచ్ ఏ.అంజమ్మ, మారెళ్ల జడ్‌పి హెచ్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆరోగ్యావిద్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ దినోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ టి.అరుణ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు సోమవారం మింగించారు. అలాగే అలాగే కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య జ్యోతి, అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.



# మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తాం

**నూతన ఈఓ నర్రా నారాయణరెడ్డి**



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలిలో కొలువైన పార్వతి సమేత నిర్మామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి వచ్చేనెల 3 వరకు అంగ రంగ వైభవంగా జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నర్రా నారాయణరెడ్డి తెలిపారు.దేవస్థానంలో ఈనెల 26వ తేదిన శివరాత్రి పర్వదిన సందర్భంగా అన్ని ఏర్పాట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అత్యంత వైభవంగా నిర్వహించే రథోత్సవానికి ఏర్పాట్లలో భాగంగా రధానికి టెంకాయలు కొట్టి ఈవో నారాయణరెడ్డి నాయకులతో కలిసి మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. దేవస్థానంలో సమస్యలు తెలుసుకొని త్వరలో పరిష్కరిస్తామన్నారు.ఈ నెల 27న జరిగే రథోత్సవం సందర్భంగా భక్తులు భారీగా పాల్గొంటున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు లేకుండా పోలీసుల సహాయంతో తగిన చర్యలు తీసుకుంటామని, ప్రతిఒక్కరు ఈ శివరాత్రి పర్వదినానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు, కాటూరి పెదబాబు, మాకినేని రమణయ్య, గోల్డ్ షాప్ చంద్ర, వీరనారాయణ, బ్రహ్మం ఫొండ్రి, చంద్ర జి కళ్యాణ్, శేషయ్య పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షునిగా తోటపల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవం

**అభినందనలు తెలిపిన సభ్యులు, ఉద్యోగులు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షునిగా ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తున్న తోటపల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. వ్యవసాయ శాఖలో కీలక ఉద్యోగులైన 1500 మంది కలిసి 1974 ఏర్పాటు చేసుకొని 50సంవత్సరాల అనుభవం కలిగిన సంఘం వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం. అమరావతి ఉద్యోగులు ఉమ్మడి రాష్ట్రంలో 4వ రాష్ట్రసంఘం మహాసభలను ఏపిఎన్ జీజీవో రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర సంఘం మహాసభల అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం, అమరావతికి సంబందించి నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న తోటపల్లి శ్రీనివాసరావును రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘంనకు రాష్ట్రసహాధ్యక్షునిగా అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై ఉన్న నమ్మకంతో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న వ్యవసాయ విస్తరణ అధికారులకందరికీ తోటపల్లి శ్రీనివాసరావు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యకునిగా రాజమండ్రికి చెందిన డి.వి. మాధవరావును, రాష్ట్ర కార్యదర్శిగా కర్నూలుకు చెందినా బి.నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర కోశాధికారిగా గుంటూరుకు చెందినా ఎస్‌కె సుభానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవీ కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని రాష్ట్ర కార్యవర్గం తెలియజేసింది.

# ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకొని పాటల పోటీలు

**నేడు విజేతలకు 'ఘంటసాల' విగ్రహం వద్ద బహుమతులు పంపిణీ**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గానగంధరుడు 'ఘంటసాల' వర్ధంతిని పురస్కరించుకొని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, అభయ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక విద్యానికేతన్ హైస్కూల్లో ఘంటసాల పాటలు పోటీలు నిర్వహించారు. తొలిత ఘంటసాల చిత్రపటానికి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మద్దాళి మాధవరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాటల పోటీలలో 70 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో పదిమందిని ఎంపిక చేసి ముఖ్యఅతిధుల చేతుల మీదగా వారికి స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గల "ఘంటసాల" విగ్రహం వద్ద బహుమతులు అందజేయడం జరుగుతుందని, పోటీలకు న్యాయ నిర్ణయతలుగా షేక్ షరీఫ్, సిహెచ్ పవన్ వ్యవహరిస్తారని డాక్టర్ మద్దాళి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర, ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరావు, వెంకట్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రత, కలుషిత ఆహారంతో నులిపురుగుల వ్యాప్తి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అపరిశుభ్రత కలుషిత ఆహారం తీసుకోవడం వలన నులిపురుగుల వ్యాప్తి జరుగుతాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్. అప్సర్ భాష పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తి మండలంలోని బండ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని ఇలపావులూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ అధ్యక్షతన నులిపురుగులు మాత్రలను మింగించారు. 6307 లక్ష్యానికి గాను 6057 మందికి, 59 స్కూల్స్ లో 64 నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. మీ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అప్సర భాష మాట్లాడుతూ అపరిశుభ్రత, కలుషితమైన ఆహారం తీసుకోవడం వల్ల నులిపురుగులు పేగుల్లో అభివృద్ధి చెందాయని, దీని కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం, కడుపునొప్పి విరోచనాలు బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు, వీటి బారి నుండి తప్పించుకోవడానికి శుభ్రత పాటించి మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్చకుడిపై దాడి హేయమైన చర్య

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం అర్చక స్వామి రంగరాజన్ పై రెండు రోజుల క్రితం దాడి చేసిన 'రామరాజ్యం' నాయకుడు వీర రాఘవరెడ్డి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడి ఉగ్రవాదాన్ని తలపిస్తున్నాయని బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం ప్రతినిధులు అన్నారు. సోమవారం చీరాలలో జరిగిన అర్చక సమావేశంలో అర్చక సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి దిట్టకవి వాసుదేవ సంపత్ కుమార్ ఆచార్యులు కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్ మాట్లాడారు. రాజ్యాంగ విరుద్ధంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ న్యాయ వ్యవస్థను సైతం కించపరిచేలా నిందిస్తూ, ఆలయ అర్చకులు రంగరాజన్‌ని హింసించి వీడియోలు చేసి సోషల్ మీడియాలో హల్చల్ చేయటం ముమ్మాటికి ఉగ్రవాదాన్నే తలపిస్తోందన్నారు, వీరరాఘవ రెడ్డిని అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు అతని అనుచర గణాన్ని కూడా అరెస్టు చేసి, కఠిన శిక్షలు అమలు పరచి శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.

## జిల్లా చిత్రకారుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



చీరాల, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా చిత్రకారుల సంఘం ఎన్నికలు ఆదివారం చీరాలలోని తేజస్వి ఆర్ట్స్ పద్మారావు అధ్యక్షతన జరిగాయి. ఈ ఎన్నికల్లో మణి యాడ్స్ అధినేత శ్రీనివాసరావును ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు త్యాగరాజు లాం వర్ధనరావు, వినుకొండ అధ్యక్షులు జస్టిస్, ప్రకాశం, బాపట్ల జిల్లాలలోని చిత్రకారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో టవర్ పనులు కారణంగా మంగళవారం కనిగిరి టౌన్ లోని పలు ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు టౌన్ విద్యుత్ ఏఈ వి.పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎంఎస్సార్ రోడ్, కాశినాయన గుడి, ఆర్టీసి డిపో, డిపో బ్యాక్ సైడ్ తదితర ప్రాంతాలలో విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుందన్నారు. అలాగే టౌన్ 3 ఫీడర్ పరిధిలో కూడా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలం ఉన్న ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు రాయితీలు పొందాలంటే ఈ అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పని సరిగా రైతు సేవ కేంద్రాల్లో చేయించుకోవాలని వ్యవసాయ అధికారిణి బి.తిరుమల జ్యోతి సోమవారం తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి ప్రత్యేక గుర్తింపు సంఖ్య ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందటానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందని రైతు లందరూ వారి పరిధిలోని రైతు సేవ కేంద్రాల్లో ఆధార్ ఫోన్ నెంబర్ భూమి రికార్డు వివరాలు తీసుకొని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఆమె తెలిపారు.



## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత

### 13 మందికి రూ.17.56 లక్షలు సీఎం రిలీఫ్

### లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యానికి ఆర్థిక కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసాను కల్పిస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఒంగోలులోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్ధిక సహాయ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంతమేర ఆర్థిక సహాయం మంజురు చేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలో 13 మందికి 17.56 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.

## పట్టుచీరపై ఎంబ్రాయిడరీతో 108 లలితా సహస్రనామాలు

### ఏడాది క్రితం చుండూరు సరస్వతికి వచ్చిన ఆలోచన - 12న శ్రీశైలంలో దేవతామూర్తులకు సమర్పించనున్న కానుక



చీరాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం భ్రమరాంబదేవికి ఓ భక్తురాలు అరుదైన కానుకను సమర్పించనున్నారు. భ్రమరాంబ మాతకు తాను ఏదో ఒకటి సమర్పించాలని మదిలో భావించింది. ఏడాది క్రితం ఏర్పడిన సంకల్పంతో అడుగులు ముందుకేసి పట్టుచీరపై అరుదైన నైపుణ్యం ప్రదర్శించి తన భక్తిభావాన్ని చాటుకుంది చీరాలకు చెందిన చుండూరు సరస్వతి. పెన్సిల్‌తో చీరపై 108 లలితా సహస్ర నామాలను రంగుదారాలతో ఎంబ్రాయిడరీతో అక్షరరూపం దాల్చింది. ఇక ఏడాది పాటు శ్రమించి తయారు చేసిన ఈ చీరను ఈనెల 12వ తేదీ మాఘపూర్ణిమ రోజున శ్రీశైలంలో భ్రమరాంబ అమ్మకు సమర్పించనున్నారు.

#### ఏడాది క్రితం ఆలోచనకు శ్రీకారం

చీరాల పట్టణం పాపరాజుతోటకు చెందిన చుండూరి సరస్వతి శ్రీ భ్రమరాంబికా సేవా సమితి సభ్యురాలుగా కొనసాగుతూ ఉన్నారు. ఇక సమితి తరపున శ్రీశైలంతో పాటు వివిధ దైవక్షేత్రాలలో జరిగే కార్యక్రమాల్లో నేరుగా పాల్గొంటూ ఉండేవారు. గత ఏడాది శివరాత్రి రోజు శ్రీశైలంలో సమితి తరపున సమర్పించిన లక్ష ఇస్తరాకుల సేవలో పాల్గొన్న సరస్వతి అమ్మవారికి ఏదైనా వినూత్నంగా సమర్పించాలని భావించించారు. దీంతో తనకొచ్చిన ఆలోచనను సభ్యులతో పంచుకొని పట్టుచీరను కొని ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

#### 12న సమర్పించనున్న కానుక

అమ్మకు సమర్పించే చీరతో పాటు సమితి సభ్యుల కోరిక మేరకు శ్రీశైలం మల్లన్నకు సమర్పించే పట్టుపంచపై కూడా దేవతామూర్తుల అష్టోత్తర శతనామావళిని సరస్వతి అపురూపంగా తీర్చిదిద్దారు. తాను స్వహస్తాలతో తయారుచేసిన చీర, పంచె కానులను భ్రమరాంబికా సేవాసమితి తరుపున ఈనెల 12న శ్రీశైలం భ్రమరాంబదేవికి అందించే సారెతో వీటిని అందించనున్నారు.

### మదిలో కోరిక నెరవేరింది: చుండూరు సరస్వతి



భ్రమరాంబ మాతకు నా స్వహస్తాలతో ఏదో చేయాలని మొదటినుంచి ఉండేది. అయితే పట్టుచీరపై సహస్ర నామాలు రాసి నా మనసులో ఉన్న కోరిక నెరవేర్చుకున్నాను. సభ్యుల కోరిక మేరకు మల్లేశ్వర స్వామికి కూడా పట్టుపంచపై అష్టోత్తర శతనామావళిని రాయడం నాకు చాలా సంతోషంగా ఉంది. కార్యక్రమం మొదలు పెట్టిన సమయంలో ఎన్నో అడ్డంకులు, అవరోధాలు వచ్చినప్పటికీ స్వామివార్ల ఆశీస్సులతో నేను అనుకున్న ఆశయాన్ని నెరవేర్చగలిగాను. భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు నాకు సహకరించి నన్ను ప్రోత్సహించారు.



## అర్జీదారుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

### గడువులోగా సమస్యలను పరిష్కరించాలి

### ‘మీకోసం’లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

### అర్జీదారులకు ఆవరణలో ‘రాగిజావ’ ఏర్పాటుపై హర్షం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ‘మీకోసం’ కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 232 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ చెప్పారు. అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని చెప్పారు. మొక్కుబడి సమాధానాలతో అర్జీదారులకు ఎండార్స్మెంట్ ఇచ్చేసి సమస్యను పరిష్కరించినట్లుగా రికార్డులలో చూపితే సహించబోనన్నారు. క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కావాల్సిందేనని, పరిష్కరించలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆమె స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. బి.చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్ధసారది. వర కుమార్, జాన్సన్, విజయ జ్యోతి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## నవోదయలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం




ఒంగోలు, మేజర్‌న్యూస్: 19 ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా ఆల్బెండోజోల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్యవ సందర్భంగా నగరంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండోజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రసుతం ప్రకాశం జిల్లాలో 01-19 సంవత్సరాల వయసు గల పిల్లలు 596751 మంది ఉన్నారని, ఆల్బెండోజోల్ మాత్రలు మొత్తం 680000 అందుబాటులో ఉన్నవని తెలిపారు. 01-19 సంవత్సరాల వయసు గల పిల్లలు అందరికీ అంగన్వాడీ, ప్రాథమిక ఉన్నత పాఠశాల, జూనియర్ కలశాలలలో ఈ మాత్రలను విధిగా మింగించాలని సూచించారు. ఈ మాత్రలు మిగడం వలన పిల్లలు మానసికంగా శారీరకంగా ఎదుకుతారని, అన్నీ రంగాల్లో ముందు ఉండి వారి లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. ఈ మాత్రలు వలన రక్తహీనత నివారించవచ్చు అని తెలిపారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు అనేక ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదురకొంటారు. రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసంగా ఉండడం మరియు ఆందోళనకరంగా ఉండడం తరచు కడుపునొపి వాంతులు విరోచనాలు అవుతువుండడం, బరువు తగ్గడం సంభవిస్తూ ఉంటాయి. ఈ నులిపురుగులు నివారించుటకు ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశ్రుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, మేయర్ సుజాత, ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, ఏ. కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి, స్కూల్ ప్రిన్సిపాల్ వి.కె. గీతాలక్ష్మి, డాక్టర్ పద్మజ, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఖాసీం, డాక్టర్ ప్రీతమ్, మాస్ మీడియా అధికారి డి. శ్రీనివాసులు, ఆర్,బి ఎస్,కె స్కూల్ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనుల్లో పురోగతి పెంచాలి

**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. హౌస్ హెుల్డ్ జియో టాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఎన్‌పిసిఐ సర్వే త్వరగా చేయాలన్నారు. ఆరేళ్ళ లోపు చిన్నారులకు ఆధార్ కార్డు మంజూరుపై దృష్టి సారించాలని, ఆధార్ కార్డు జారీ చేయడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టరు దిశా నిర్దేశం చేశారు. సచివాలయ ఉద్యోగులు ఉదయం, సాయంత్రం కచ్చితంగా బయో మెట్రిక్ హాజరు చేయాలని స్పష్టం చేశారు. అసంఘటితరంగ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డుల నమోదు ప్రక్రియను సచివాలయ ఉద్యోగులు వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, జెడ్పీ సిఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసెఫ్, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, వెంకటేశ్వర్లు, డిపివో వెంకట నాయుడు, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, సర్వే శాఖ ఏడి గౌస్ బాష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 26 వేల టన్నుల చెత్త వదిలివెళ్లారు!!

**మొదటి పేజీ తరువాయి** యార్డు లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఐటిసి వారు ఇక్కడి ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించడమే కాకుండా దగ్గరుండి ప్రాసెసింగ్ కూడా చేయిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డంపింగ్ యార్డు ఈ దుస్థితిలో ఉందని, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా డంపింగ్ యార్డు ను ఇక్కడి నుంచి తరలించి సుదూర ఏర్పాటు ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణంలోని దూబగుంట వద్ద వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, కందుకూరు మునిసిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

